# అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

- కాంగ్రెస్‌కు ఓటేస్తే కర్ణాటక కష్టాలే..
- నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి
- బీఆర్‌ఎస్‌తోనే రైతులకు మేలు జరిగింది
- మాజీ మంత్రి నాగం జనార్దన్‌రెడ్డి


ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి

తెలకపల్లి, నవంబర్ 21 : ఈ ప్రాంతంలో జరిగిన అభివృద్ధిని చూసి ఆశీర్వదించాలని కాంగ్రెసోళ్ల మాటలు నమ్మితే కర్ణాటక వలే కష్టాల పాలవుతామని నాగర్‌కర్నూల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి అన్నారు. మండలంలోని గట్టునెల్లికుదురు, గట్టురావిపాకుల, పెద్దపల్లి, గడ్డంపల్లి, అనంతసాగర్ గ్రామాల్లో మంగళవారం ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సాగునీరు అందించడం జరిగిందని, దీంతో సాగునీటి సమస్య తీరిందన్నారు. గతంలో ఈ ప్రాంతం పేదరికం, వలసలతో అల్లాడిందన్నారు. కానీ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సాగునీటిని అందిస్తూ రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు గుర్తు చేశారు. ఆసరా పింఛన్లతో వృద్ధులకు ఆత్మస్థైర్యం కల్పించడం జరిగిందని, దివ్యాంగులకు ప్రభుత్వం అండగా నిలిచిందని చెప్పారు. అదే విధంగా గ్రామాల్లో సీసీ రోడ్డు, డ్రైనేజీలు నిర్మించి మౌలిక వసతులు మెరుగుపర్చామని, మిషన్ భగీరథతో ఇంటింటికీ తాగునీరు అందించామని చెప్పారు. విద్యార్థుల కోసం ఇప్పటికే మెడికల్ కళాశాల ఏర్పాటు చేస్తామని, త్వరలో ఇంజినీరింగ్ కళాశాలను కూడా ఏర్పాటు చేస్తామని, ఐటీ హబ్ ఏర్పాటు చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ప్రకటించారు. ప్రభుత్వ పథకాలతోపాటు ఎంజేఆర్ ట్రస్టు ద్వారా వందలాది మంది పేద జంటలకు పెండ్లిళ్లు చేయడం, పాఠశాలలను నిర్మించడం, జిల్లా కేంద్రంలో క్యాంటిన్ ఏర్పాటు చేసి రూ.5లకే రుచికరమైన భోజనాన్ని అందించడం వంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని వివరించారు. కాంగ్రెసోళ్ల మాటలు నమ్మితే కష్టాలు తప్పవన్నారు. 55 ఏండ్లు పరిపాలన చేసిన కాంగ్రెస్ నాయకులు ఈ ప్రాంత అభివృద్ధికి ఏం చేశారో చెప్పాలన్నారు.

అనంతరం మాజీ మంత్రి నాగం జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతానికి తాను అధికారంలో ఉన్నప్పుడు తాను శక్తి వంచన లేకుండా అభివృద్ధి చేశానని, నా తర్వాత మర్రి జనార్దన్‌రెడ్డి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేశారన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకా రైతుల కోసం సాగునీరు, విద్యుత్, రైతుబీమా, రైతుబంధు వంటి పథకాలను అందించి రైతుల బతుకుకు భరోసా కల్పించిందన్నారు. ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి మర్రి జనార్దన్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు బైకని శ్రీనివాస్ యాదవ్, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ హన్మంతరావు, ఎంపీపీ మధు, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షులు నరేందర్‌రెడ్డి, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు మాధవరెడ్డితోపాటు ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


తెలకపల్లి ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి నాగం జనార్దన్‌రెడ్డి


కాంగ్రెస్ కార్యకర్తలను బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

# సీఎం కేసీఆర్‌తోనే సుస్థిర పాలన

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు
- బీఆర్‌ఎస్‌లో చేరిన అచ్చంపేట, సిద్ధాపూర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు

అమ్రాబాద్, నవంబర్ 21 : బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి, సుస్థిర పాలన సాధ్యమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. మండల కేంద్రానికి చెందిన 20మంది కాంగ్రెస్, దండోరా నాయకులు మంగళవారం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు సమక్షంలో అచ్చంపేటలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నిరంతరం ప్రజల సేవకు వారి అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్న మాకు సహకరిస్తున్న నాయకులు, కార్యకర్తలు, ప్రజల వెంట నేను ఒక శ్రామికుడిలా ఉంటానని, అచ్చంపేట నియోజకవర్గ అభివృద్ధికి ఎల్లప్పుడూ పాటుపడతానని హామీ ఇచ్చారు. అచ్చంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఆగడాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని ఏకంగా ఎమ్మెల్యే పైనే మాజీ ఎమ్మెల్యే దాడి చేయటం సిగ్గచేశాడని, ప్రజలను కాపాడుతూ అభివృద్ధిని చూపిస్తున్న ఎమ్మెల్యే గువ్వల వెంట ఉండాలనే ఉద్దేశంతో కాంగ్రెస్‌కు రాజీనామా చేసి బీఆర్‌ఎస్‌లో చేరినట్లు పార్టీలో చేరిన నాయకులు తెలిపారు. గువ్వల బాలరాజు గెలుపునకు పట్టుదలతో మా శక్తి మేరకు పనిచేస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు మల్లేశ్, పర్వతాలు, వెంకటయ్య యువకులు పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్‌లో చేరిన సిద్ధాపూర్ యువకులు

అచ్చంపేటరూరల్, నవంబర్ 21 : మండలంలోని సిద్ధాపూర్ గ్రామానికి చెందిన 30 మంది యువకులు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి మంగళవారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వీరికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల నాయకులు ఉన్నారు.

# బీఆర్‌ఎస్ హ్యాట్రిక్ ఖాయం

- సీఎం కేసీఆర్‌తోనే సంక్షేమ పాలన
- 98 జీవో గురించి మాట్లాడే నైతిక హక్కు లేదు
- కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మొద్దు
- కొల్లాపూర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి


ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి

చిన్నంబావి, నవంబర్ 21 : రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ హ్యాట్రిక్ కొట్టడం ఖాయని, సీఎం కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి అవుతారని కొల్లాపూర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. మంగళవారం చిన్నంబావి మండలకేంద్రంతోపాటు లక్ష్మీపల్లి, చెల్లెపాడు, అయ్యవారిపల్లి, కాలూరు, వెల్టూరు, చిన్నమారుర్ గ్రామాల్లో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు రంగినేని అభిలాష్ రావు, మండల నాయకులతో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా గ్రామాల్లోని బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు బైక్ ర్యాలీలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బీరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక సీఎం కేసీఆర్ సారథ్యంలో రైతుల గోసను తీర్చేందుకు ఉచిత విద్యుత్, సాగునీరును తీసుకురావడంతో నేడు వ్యవసాయం ఒక పండుగలా మారిందని, గతంతో పోల్చుకుంటే వందశాతం సాగు పెరిగి రైతులు సంతోషంగా ఉన్నారన్నారు. సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్రంలో సంక్షేమ పాలన అందుతుందన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు ప్రతి ఇంటికీ అందాయని, పార్టీలకతీతంగా అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్న ప్రభుత్వం బీఆర్‌ఎస్ ప్రభుత్వం అన్నారు. రాష్ట్రంలో ప్రవేశపెట్టిన పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయన్నారు. అదేవిధంగా కులవృత్తులకు ప్రోత్సాహాన్ని అందిస్తు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు పాటుపడుతున్నారన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి దేశంలో నెంబర్ వన్‌గా నిలిపిన ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు. కాంగ్రెస్ నాయకుల మోసపూర్తిమైన మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. కేవలం ఓట్ల సమయంలోనే ప్రతిపక్షాల నాయకులు కనిపిస్తారని, ఓట్లు అయిపోయాక ఐదేండ్ల వరకు కనిపించకుండా పోతారన్నారు. ప్రజల మధ్య ఉండి మీ కోసం పనిచేసే బీఆర్‌ఎస్ పార్టీని ప్రజలు ఆదరించి కారు గుర్తుకు ఓటు వేయాలన్నారు. అదేవిధంగా 98 జీవో గురించి మాట్లాడే నైతిక హక్కు కొల్లాపూర్ మాజీ నాయకులకు లేదన్నారు. 19 ఏండ్లు అధికారంలో ఉండి చెల్లని జీవోలతో కాలం గడిపారన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోపే సింగోటం గోపల్‌దిన్నె లింకు కెనాల్ పూర్తి చేసి రైతులకు ఇబ్బందులు లేకుండా సాగునీటిని అందించామని, గ్రామాల్లో తాగునీరు, విద్యుత్ సమస్యలు లేకుండా చేశామన్నారు. సంక్షేమ పథకాలు ఇలాగే అమలు కావాలంటే బీఆర్‌ఎస్ ప్రభుతాన్ని ఎన్నుకోవాలన్నారు. అనంతరం ఆయన ప్రజలను కలిసి ఎన్నికల మ్యానిఫెస్టోలోని ప్రతి అంశాన్ని వివరిస్తూ, బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ సోమేశ్వరమ్మ, జెడ్పీటీసీ వెంకట్రామమ్మ, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు మధు, సర్పంచుల సంఘం అధ్యక్షుడు మధు, నాయకులు గోవింద్ శ్రీధర్ రెడ్డి, దారాసింగ్, ఇంద్రసేనారెడ్డి, చిన్నారెడ్డి, శ్రీధర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, వడ్ల రాజు, తిరుపాలు, నరసింహ, రామస్వామి, సుధాకర్‌రెడ్డి, డేగ శేఖర్, ఉగ్ర నరసింహా, జేకే నాయుడు, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ నాయకులు, పార్టీ అధ్యక్షుడు, కార్యకర్తలు, అభిమానులు, యువకులు ఉన్నారు.


వెల్దండ ఆశీర్వాద సభలో మాట్లాడుతున్న కల్వకుర్తి బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

## కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో
# 24 గంటల కరెంట్ ఎందుకివ్వడం లేదు

- పనిచేసే వారికే పట్టం కట్టాలి
- కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

వెల్దండ, నవంబర్ 21 : కాంగ్రెస్, బీజేపీ పాలించే రాష్ట్రాల్లో 24 గంటల కరెంట్ ఎందుకు ఇవ్వడం లేదని, అక్కడ ఇవ్వలేనిది తెలంగాణలో ఎలా ఇస్తారని కల్వకుర్తి ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి జైపాల్‌యాదవ్ అన్నారు. మంగళవారం వెల్దండలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత, జెడ్పీటీసీ, రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేశ్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ ప్రజాఆశీర్వాదసభ నిర్వహించారు. సభకు కల్వకుర్తి ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి జైపాల్‌యాదవ్‌తోపాటు రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోళి శ్రీనివాస్‌రెడ్డి, కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, తలకొండపల్లి ఎంపీపీ నిర్మలా శ్రీశైలంగౌడ్‌లు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. అంతకుముందు స్థానిక జాతీయ రహదారిపై అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి అక్కడి నుంచి ర్యాలీగా వచ్చారు. అనంతరం సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో 40 లక్షలమందికి పింఛన్లు ఇస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌ది అన్నారు. వృద్ధాప్య పింఛన్ రూ.5 వేలకు పెంపుతోపాటు 18 ఏండ్లు నిండిన మహిళలకు రూ.3 వేలు ఇస్తామన్నారు. ప్రతి ఇంటికీ సంక్షేమాభివృద్ధి ఫలాలను అందిస్తామన్నారు. వెల్దండలో మినీస్టేడియం, అందరికీ దళిత బంధు, అర్హులైన వారికి గృహలక్ష్మి ఇస్తామన్నారు. అందుకే ప్రజలు పని చేసే ప్రభుత్వానికే పట్టం కట్టాలన్నారు. కాంగ్రెస్‌ను నమ్ముకుంటే ఆగమైతామని, వారు వస్తే మన కథ మళ్లీ మొదటికి వస్తుందని, ప్రజలు ఆలోచించి బీఆర్‌ఎస్‌కు అండగా ఉండాలని, కారుగుర్తుకు ఓటు వేయాలని కోరారు. అనంతరం గోళి శ్రీనివాస్‌రెడ్డి, మిషన్ భగీరథ రాష్ట్ర వైస్‌చైర్మన్ ఉప్పల వెంకటేశ్ మాట్లాడుతూ కాంగ్రెస్‌కే గ్యారెంటీ లేదు 6 గ్యారేంటీలు ఎక్కడి నుండి ఇస్తారని అన్నారు. పేద ప్రజలు బాగుపడాలంటే కారు గుర్తుకు ఓటేయాలన్నారు. జైకార్యక్రమంలో ఎంపీపీ నిర్మల, మాజీ ఎంపీపీ పుట్టా రాంరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్యగౌడ్, సర్పంచులు వెంకటేశ్వర్‌రావు, అంజయ్య, అంజినాయక్, మైసయ్య, నాయకులు చట్టా మధుసూదన్‌రెడ్డి, ఎంపీటీసీ జ్యోతి, కొట్ర ఎంపీటీసీ కడారి కృష్ణయ్య, బీఆర్‌ఎస్ యూత్ అధ్యక్షుడు యాదగిరి, చౌదర్‌పల్లి అధ్యక్షుడు తిర్పతియాదవ్, ఆనంద్, శంకర్, ప్రభాకర్, కృపానందం, రాము, అర్జున్, శేఖర్, రవి, బాలరాజు, చంద్రశేఖర్, వెంకటయ్య, ప్రసాద్, ఈదులపల్లి శ్రీనివాసులు, గజిని శ్రీను, శ్రీకాంత్, రాజు, శివ, వెంకటయ్య, వెంకట్‌ముదిరాజ్, ఎంఎస్‌గౌడ్, నిరంజన్‌గౌడ్, మల్లయ్య, బాలకృష్ణ, సాయిలు, మట్టపర్వతాలుగౌడ్ పాల్గొన్నారు.